www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

SIDDIPET POWER
TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి
ఫోన్ : 9866338848

సంపుటి: 01 | సంచిక: 21 | హైదరాబాద్ | గురువారం | 10-04-2025 | పేజీలు: 04

# మోడీ పరివారం..
# గాడ్సే పరివారం

## కుల గణన దేశ వ్యాప్తంగా జరగాలి
## రాహుల్ హామీకి నిలబడ్డాం
## రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదు
## మోడీ జాబ్స్ వాగ్దానం..
## ఎక్కడ? : సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09(సిద్దిపేట పవర్)::**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధానిలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజల గొంతుక అయిన ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడేందుకు కూడా అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి హానికరమని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు కోట్ల

మిగతా 2వ పేజీలో

# తెలంగాణ నిధులు ఢిల్లీకి,
# నీళ్లు ఆంధ్రాకు..

తెలంగాణ నీళ్లను చంద్రబాబు
దొంగలించుకుని పోతున్నారు..
రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు
పాలన కొనసాగుతుంది..
ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి
నీళ్ల పై పట్టింపు లేదు:
మాజీమంత్రి జగదీష్ రెడ్డి



02

# కేసీఆర్ ది సాగు భాష..
# రేవంత్ ది చావు భాష

తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారు..
రేవంత్ రెడ్డి పడగొట్టారు
మళ్లీ కేసీఆర్ పాలన
రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
రైతు బంధు, రుణమాఫీ విషయంలో
రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే..
రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అగ్రనాయకత్వం
పట్టించుకోవడం లేదు: హరీష్ రావు



02

# ఢిల్లీ పార్టీలను నమ్మితే..
# తెలంగాణ బతుకు సున్నా

తెలివిలేని దద్దమ్మను
సీఎం కుర్చీలో కూర్చోబెట్టారు
కొట్లాడి తెచ్చుకున్న
రాష్ట్రం ఆగమవుతున్నది
అగ్రభాగాన ఉన్న
రాష్ట్రం పాతాళానికి పోతున్నది
టూరిస్టు పార్టీలను నమ్మితే
విధ్వంసం జరుగుతున్నది
బీఆర్ఎస్ వర్కింగ్
ప్రెసిడెంట్ కేటీఆర్



02



## నన్ను చంపినా..
## వక్ఫ్ చట్టం
## అమలు చేయను

బెంగాల్‌లో వక్ఫ్ చట్టం
అమలు చేయం
మైనార్టీలకు అండగా
ఉంటానన్న మమత
వచ్చే ఏడాది
బెంగాల్‌లో జరగనున్న
అసెంబ్లీ ఎన్నికలు





02

హెచ్ సీయూ భూముల వివాదం..
# విచారణకు బీఆర్ఎస్ నేతలు

02

# సుద్దపూస మాటలే వద్దు..'


హెచ్ సీయూ
భూములపై కేటీఆర్ కు
రఘునందన్ రావు కౌంటర్



02

# దక్షిణాది రాష్ట్రాల్లో
# నాలుగు రోజులపాటు వర్షాలు..

వాతావరణ పరిస్థితులపై
ఐఎండీ కీలక అప్డేట్
గంటకు 40–50 కి.మీ
వేగంతో గాలులు
తెలుగు రాష్ట్రాల్లో
ఈ వర్ష సూచనల ప్రభావం



02

# మోడీ పరివారం.. గాడ్సే పరివారం

మొదటిపేజి తరువాయి



ఉద్యోగాలు ఇస్తానని చెప్పారని, కానీ వాస్తవంగా దేశ యువత నిరుద్యోగంతో తల్లడిల్లుతుందని వ్యాఖ్యానించారు. ఆయన పాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు.

రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు.

తెలంగాణకు స్వాతంత్ర్యం రావడానికి వలభాయ్ పటేల్ పాత్ర ఎంతో గొప్పదని రేవంత్ గుర్తు చేశారు. అయితే, రాష్ట్ర ఏర్పాటు మాత్రం సోనియా గాంధీ ఆశయ ఫలమని తెలిపారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగు పెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

# ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా

- తెలివిలేని దద్దమ్మను సీఎం కుర్చీలో కూర్చోబెట్టారు
- కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రం ఆగమవుతున్నది
- అగ్రభాగాన ఉన్న రాష్ట్రం పాతాళానికి పోతున్నది
- టూరిస్టు పార్టీలను నమ్మితే విధ్వంసం జరుగుతున్నది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ ఏప్రిల్ 09(సిద్దిపేట పవర్):

జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు.

సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు.

ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.



# సుద్దపూస మాటలే వద్దు..

**హెచ్ సీయూ భూములపై కేటీఆర్ కు రఘునందన్ రావు కౌంటర్**

హైదరాబాద్ ఏప్రిల్ 09(సిద్దిపేట పవర్):

హెచ్ సీయూ భూములు తామే కాపాడినట్లు బీఆర్ఎస్ నేతలు సుద్దపూసలు మాట్లాడుతున్నారని కానీ అసలు తప్పు వాళ్లే చేశారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. ఇవాళ హెచ్ సీయూ భూముల విషయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, ఈటల రాజేందర్ తో పాటు హెచ్ సీయూ వీసీ జగదీశ్వర్ రావు హాజరయ్యారు. హెచ్ సీయూ భూములకు సంబంధించిన లీగల్ అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు సెంట్రల్ యూనివర్సిటీతో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 534 ఎకరాలు తీసుకుంటూ అగ్రిమెంట్ చేసుకుందని దాంట్లో 397 ఎకరాలు మాత్రమే తిరిగి యూనివర్సిటీ పేరుమీదకు బదలాయించిందని మిగతా 137 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. అయితే యూనివర్సిటీకి ఇవ్వాల్సిన 134 ఎకరాలను కేసీఆర్ (KCR) టీఎన్జీవోలకు ఇచ్చారని అన్నారు. నిజంగా బీఆర్ఎస్ కు విద్యార్థులపై, యూనివర్సిటీపై ప్రేమ ఉంటే ఆరోజే ఆ 134 ఎకరాలను యూనివర్సిటీకి ఇవ్వాల్సింది ఇవ్వకుండా ఇప్పుడు ఆ తప్పును ఇతరుల మీదకు నెట్టే ప్రయత్నాలను బీఆర్ఎస్ చేస్తోందని మండిపడ్డారు. టీఎన్జీవోలకోసం భూమి ఇచ్చి ఇక్కడ రోడ్డు వేస్తే దానిపై యూనివర్సిటీ కోర్టుకు వెళ్తే కేసు ఓడిపోయారు. దీనిపై సుప్రీంకోర్టులో కొట్లాడుతున్నారు.

**రేవంత్ రెడ్డి ఆ పని చేయాలి**

రేవంత్ రెడ్డి పాలన నిజంగా ఇందిరమ్మ రాజ్యమే అయితే, ఆయన నోటి వెంట వచ్చేవి సత్యాలే అయితే నాడు కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సీయూకు ఇచ్చిన 2,324 ఎకరాల భూమికి పెన్సింగ్ వేసి విద్యార్థులను కాపాడాలన్నారు. కేసులు ఎత్తివేశామని పైపైన నటించే కార్యక్రమాలు మానుకోవాలన్నారు. హెచ్ సీయూకు 2,185 ఎకరాల భూమి మాత్రమే ఉందని మిగతా 400 ఎకరాలు కూడా హెచ్ సీయూకు చెందినదే అని అయితే అది కోర్టు పరిధిలో ఉందని 2012లో నాటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రాశారన్నారు. ఇవాళ కోర్టు ఆ భూమి ప్రైవేట్ వ్యక్తులది కాదని కోర్టు తేల్చింది. అలాంటప్పుడు ఆ భూమి హెచ్ సీయూకు చెందిన భూమి అవుతుంది కదా అని రఘునందన్ రావు ప్రశ్నించారు. 2012లో కలెక్టర్ రాసినట్లుగా హెచ్ సీయూ భూములు ఏవో వాటిని యూనివర్సిటీకి ఇచ్చేస్తే ఈ పంచాయితే లేదన్నారు. ఈ భూముల వెనుక కేటీఆర్ చెబుతున్న స్కామ్ వివరాలు బయటపెట్టనివ్వండి అప్పుడు మాట్లాడుదామన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు దేశం దాటి పారిపోవడం లేదన్నారు. హెచ్ సీయూ విద్యార్థులకు అండగా ఉంటామని ఇక్కడ చర్చించిన విషయాలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.





# దక్షిణాది రాష్ట్రాల్లో నాలుగు రోజులపాటు వర్షాలు..

- వాతావరణ పరిస్థితులపై ఐఎండీ కీలక అప్డేట్
- క్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు!
- గంటకు 40–50 కి.మీ వేగంతో గాలులు
- తెలుగు రాష్ట్రాల్లో ఈ వర్ష సూచనల ప్రభావం

హైదరాబాద్ ఏప్రిల్ 09(సిద్దిపేట పవర్):



భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 (బుధవారం) నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచనల ప్రభావం కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే అవకాశముందని తెలిపింది.

**వడగాలులు, భారీ వర్షాలు**

ఇక గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఏప్రిల్ 9, 10 తేదీల్లో అసోం, మేఘాలయలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఏప్రిల్ 10న అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వర్ష సూచనలు ఉన్నాయి. నైరుతి, ఆగ్నేయ దిశల్లో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా వాయవ్యం, ఉత్తర దిశల వైపుగా కదిలే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వేళల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే వ్యవసాయదారులు తమ పంటలను సంరక్షించేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించింది.

# తెలంగాణ నిధులు ఢిల్లీకి, నీళ్లు ఆంధ్రాకు..

- తెలంగాణ నీళ్లను చంద్రబాబు దొంగలించుకుని పోతున్నారు..
- రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు పాలన కొనసాగుతుంది..
- ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్లపై పట్టింపు లేదు: మాజీమంత్రి జగదీష్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 09(సిద్దిపేట పవర్):



తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో కృష్ణా గోదావరి జలాల్లో మనకున్న వాటాను పూర్తిగా వినియోగించుకున్నారని తెలిపారు. కానీ, ఇపుడు తెలంగాణ నీళ్లను దొంగలించుకుని పోతున్నారు అని ఆరోపించారు. చంద్రబాబు ఏపీ సీఎం అయ్యాక ఈ ధోరణి మరింత పెరిగిపోయింది.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్లపై పట్టింపు లేదు అని పేర్కొన్నారు. నాగార్జున సాగర్ లో ములుగు సీఆర్ పీఎఫ్ బెటాలియన్ పోయి విశాఖ సీఆర్ పీఎఫ్ బెటాలియన్ వచ్చిందన్నారు.. ఇప్పుడు సాగర్ పూర్తిగా చంద్రబాబు చేతిలోకి వెళ్లిపోయింది.. కేసీఆర్ సీఎంగ ఉన్నాన్ని రోజులు సీఆర్ పీఎఫ్ బలగాలను సాగర్ కు రానివ్వలేదు అని బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి చెప్పుకొచ్చారు.

ఇక, సీఆర్ పీఎఫ్ కు సాగర్ ను అప్పజెప్పడం అంటే తెలంగాణ చేతి నుంచి ఆంధ్రా చేతికి ఆ ప్రాజెక్టును ఇవ్వడమే అని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు పాలన సాగుతోంది.. చంద్రబాబు అంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వణుకుతుందో అర్థం కావడం లేదు అన్నారు. వయా చంద్రబాబు ద్వారా ఈ ప్రభుత్వం మోడీకి దగ్గరైంది అన్నారు. లక్ష మందితో కేసీఆర్ సభ పెట్టబోయే సరికి కాంగ్రెస్ ప్రభుత్వం తోక ముడిచి కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించమని అసెంబ్లీలో తీర్మానం చేసింది అన్నారు. ఇక, మంత్రివర్గ విస్తరణ జరిగితే తన పదవికి ముప్పు ఉంటుందనే రేవంత్ రెడ్డే దాన్ని ఆపుతున్నారు.. ఎలాగూ కాంగ్రెస్ మళ్ళీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది లేదని ఆ పార్టీ వాళ్ళే చెబుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు.

# కేసీఆర్ ది సాగు భాష.. రేవంత్ రెడ్డిది చావు భాష

- తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారు.. రేవంత్ రెడ్డి పడగొట్టారు
- మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- రైతు బంధు, రుణమాఫీ విషయంలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే..
- రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అగ్రనాయకత్వం పట్టించుకోవడం లేదు: హరీష్ రావు

హైదరాబాద్ ఏప్రిల్ 09(సిద్దిపేట పవర్):



సంగారెడ్డి జిల్లాలోని రుద్రారంలో గల గణేష్ గడ్డ ఆలయంలో మాజీ మంత్రి హరీష్ రావు పూజలు నిర్వహించారు. పటాన్ చెరు బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి పాదయాత్రకు మద్దతుగా పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రమంతా కేసీఆర్ వైపు చూస్తోంది.. ఏడాది కాంగ్రెస్ పాలనలో పాలేవో.. నీళ్ళేవో ప్రజలకు తెలిసిపోయింది అని మండిపడ్డారు. ఆనాడు LRS ఫ్రీ అని చెప్పి.. ఇప్పుడు ముక్కు పిండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ అని ఫైర్ అయ్యారు. ఇక, రైతు బంధు, రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి చెప్పేవి అన్ని అబద్ధాలే.. అసెంబ్లీలో సీఎం, డిప్యూటీ సీఎం భట్టిలకు రుణమాఫీపై సవాల్ విసిరితే ఉలుకులేదు, పలుకు లేదు అని హరీష్ రావు అన్నారు.

ఇక, కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. రేవంత్ రెడ్డి పడగొట్టాడు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. దేశ సగటులో జీఎస్టీ తగ్గిందంటే దానికి కారణం రేవంత్ రెడ్డే.. కేసీఆర్ చెట్లు పెడితే...రేవంత్ రెడ్డి నరుకుతా అంటాడు.. ఇక, హైడ్రాతో పేదల ఇల్లు కూల్చాడు.. కేసీఆర్ ది సాగు బాషా అయితే రేవంత్ రెడ్డిది చావు బాషా అని మండిపడ్డాడు. రేవంత్ రెడ్డి పని ఢిల్లీలో కూడా అయిపోయింది.. బీసీల ధర్నాకు ఢిల్లీలోనే ఉన్న రాహుల్ గాంధీ ధర్నాకు రాలేదు.. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అగ్రనాయకత్వం పట్టించుకోవడం లేదని తేల్చి చెప్పాడు. HCU విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టిన రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. HCUలో అడవులు నరికిన రేవంత్ రెడ్డికి మూగ జీవాల ఉసురు తగులుతుంది అని హరీష్ రావు శాపనార్థాలు పెట్టాడు.


అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మంత్రులు కూడా వినడం లేదు అని బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. రేవంత్ పాలన అంతా సగం సగం.. ఆగం ఆగం ఉందన్నారు. దేవుడినే మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బంగారు పళ్లెంలో పెట్టి తెలంగాణ రేవంత్ రెడ్డి చేతికి ఇస్తే అంత ఆగం చేస్తున్నాడు.. ఏడాదిలోనే లక్ష 50 వేల కోట్ల రూపాయల అప్పు చేశాడు.. రేవంత్ రెడ్డి వచ్చాక కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లకు రంగులు మాత్రం వేస్తున్నారు.. 10 ఏళ్లు దేశం మొత్తం తెలంగాణ వైపు చూసింది.. మళ్ళీ బీఆర్ఎస్ రావాలి, కేసీఆర్ కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన 10కి 10 సీట్లు గెలిచి కేసీఆర్ కి గిఫ్ట్ ఇవ్వాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.

# హెచ్ సీయూ భూముల వివాదం.. విచారణకు బీఆర్ఎస్ నేతలు

- కంచె గచ్చిబౌలి భూముల వివాదం..
- గచ్చిబౌలి పీఎస్ లో విచారణకు హాజరైన బీఆర్ఎస్ నేతలు..
- మన్నె క్రిశాంక్,కొణతం దిలీప్ ను ప్రశ్నించనున్న పోలీసులు..

హైదరాబాద్ ఏప్రిల్ 09(సిద్దిపేట పవర్):

హైదరాబాద్ నగరంలోని కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల లో విచారణకు బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్, కొణతం దిలీప్ హాజరయ్యారు. ఈసందర్భంగా హెచ్ సీయూ భూముల విషయంలో తప్పుడు పోస్టులు పోస్ట్ చెయ్యడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి ఫేక్ వీడియోలు ప్రచారం చేశారని గచ్చిబౌలి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే, హెచ్ సీయూ భూముల వివాదంపై అటవీ శాఖ అధికారులు, కాంగ్రెస్ నేతలు, ఎన్ఎస్ యూఐ నేతలు ఫిర్యాదు చేయడంతో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక, మూడు రోజుల విచారణలో భాగంగా మొదటి రోజు విచారణకు బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్, కొణతం దిలీప్ వెళ్లారు. ఈ విచారణలో భూముల వివాదంపై సుదీర్ఘంగా విచారణ జరపనున్నారు.







# నన్ను చంపినా.. వక్ఫ్ చట్టం అమలు చేయను

- బెంగాల్‌లో వక్ఫ్ చట్టం అమలు చేయం
- మైనార్టీలకు అండగా ఉంటానన్న మమత
- వచ్చే ఏడాది బెంగాల్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు

పశ్చిమ బెంగాల్ ఏప్రిల్ 09(సిద్దిపేట పవర్):



పశ్చిమ బెంగాల్‌లో ఎట్టి పరిస్థితుల్లో వక్ఫ్ చట్టం అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తేల్చి చెప్పారు. వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి ముర్షిదాబాద్‌లో పెద్ద ఎత్తున అల్లర్లు జరుగుతున్నాయి. నిరసనకారులు రాళ్లు రువ్వి.. పోలీస్ వాహనాలు తగలబెట్టారు. తాజాగా ఇదే అంశంపై జైన సమాజం నిర్వహించిన విశ్వ నవకార్ మహామంత్ర దివస్‌లో మమత పాల్గొని మాట్లాడారు.

మతం ప్రాతిపదికన బెంగాల్‌ను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని.. ఎట్టి పరిస్థితుల్లో దాన్ని అనుమతించబోనని మమత తేల్చి చెప్పారు. తనను చంపినా పర్వాలేదు.. కానీ ఐక్యతను మాత్రం దెబ్బతియ్యనని చెప్పుకొచ్చారు. ముస్లింలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచాలన్నారు. వక్ఫ్ చట్టం అమలు కాకుండా.. ముస్లింలను రక్షించే బాధ్యత తనదే నన్నారు.

చాలా మంది తనను అన్ని మతాల ప్రదేశాలను ఎందుకు సందర్శిస్తారని అడుగుతారని.. అలాంటి వారికి ఏం చెబుతానంటే.. జీవితాంతం సందర్శిస్తూనే ఉంటానని చెబుతానన్నారు. తనను కాల్చి చంపినా.. ఐక్యత నుంచి వేరు చేయలేరన్నారు. బెంగాల్‌లో విభజనకు తావుండదని మమత తేల్చి చెప్పారు.

వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి ఏప్రిల్ 8 నుంచి అల్లర్లు జరుగుతున్నాయి. పోలీస్ వాహనాలు తగలబెట్టారు. రాళ్లు రువ్వారు. బెంగాల్ జనాభాలో ముస్లింలు దాదాపు 30 శాతం ఉన్నారు. వీళ్లంతా తృణమూల్ కాంగ్రెస్‌కు ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్నారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మైనార్టీలకు అండగా ఉంటానని మమత హామీ ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

- మాజీ ఐపీఎస్ పాస్ పోర్టు రద్దు
- మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు పాస్ పోర్టు రద్దు చేసిన కేంద్రం..
- ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీస్ ప్రక్రియ మొదలైనట్లు సిటీ పోలీసులకు సీబీఐ సమాచారం..

హైదరాబాద్ ఏప్రిల్ 09(సిద్దిపేట పవర్):

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కీలక సూత్రధారి అయినటు వంటి మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావుకి కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ రద్దు అయినట్లు సిటీ పోలీస్ కి కేంద్ర సర్కార్ నుంచి సమాచారం వచ్చినట్లు తెలుస్తుంది. కాగా, ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసు ప్రక్రియ మొదలైనట్లు సిటీ పోలీస్ కి సీబీఐ అధికారులు సమాచారం ఇచ్చారు. అయితే, వైద్య చికిత్స కోసం అమెరికాకు వెళ్లి అక్కడే ప్రభాకర్ రావు ఉండి పోయారు.

అయితే, గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ గా విధులు నిర్వహించిన మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు.. పలువురు రాజకీయ నాయకులకు సంబంధించిన ఫోన్స్ ట్రాప్ చేసి వారి వ్యక్తిగత సంభాషణ దొంగలించినట్లు తేలింది. ఇక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత






పూర్తి స్థాయిలో విచారణ చేయగా.. అసలు విషయం బయటకు రావడంతో.. మాజీ ఐపీఎస్ ప్రభాకర్ రావు వైద్య చికిత్స కోసమని అమెరికాకు వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదు.

# రాజ్యాంగా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వం పట్ల ప్రజలు నిరసనలు వ్యక్తం చేయాలి

- చేర్యాల మండల pacs చైర్మన్ మెరుగు కృష్ణ
- చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి మండల కోఆర్డినేటర్ మెడ శ్రీనివాస్.
- కేంద్రంలో పాలించే నేతలు ప్రజాస్వామ్య విలువలు పాటించడం లేదు.

**సిద్దిపేట పవర్ చేర్యాల09 ఏప్రిల్** జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమం లో భాగంగా బుధవారం చేర్యాల మండలంలోని చుంచనకోట శుభాష్ గూడెం, నాగపూరి, గండి కుంట, దూదేకుల పల్లి గ్రామాలలో జరిగింది. చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి గారి ఆధ్వర్యంలో పాదయాత్రలో భాగంగా చేర్యాల మండలంలో చుంచనకోట, శభాష్ గూడెం, నాగపురి,గండిగుంట, దూదేకులపల్లి, గ్రామలలో జరిగిన కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ ,మహాత్మా గాంధీ ,రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామంలో పర్యటించారు. చుంచనకోట, శభాష్ గూడెం, నాగపురి గండికుంట దూదేకులపల్లి గ్రామాలలో ర్యాలీలో పాల్గొని ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి చేర్యాల మండల pacs ఛైర్మెన్ మెరుగు కృష్ణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్థించడం సిగ్గుచేటని, ప్రధాని మౌనం వహించడం పట్ల దేశ ప్రజలు విస్తూపోతున్నారు.రాజ్యాంగం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని,బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన వారియొక్క నైతిక సామాజిక హక్కుల పరిరక్షణ కోసం రాజ్యంగా అండగా ఉంటుందని అటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే బీజేపీ ప్రభుత్వానికి బీజేపీ నాయకత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టితో సిసి రోడ్లు కడవేరుగు బ్రిడ్జి నిర్మాణం .ప్రతి గ్రామానికి రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింహరావు ఆది శ్రీనివాస్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్క సంతోష్, బూమని బాలరాజు కొమురెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ చిరుమల్ల నరసింహులు, మార్కెట్ డైరెక్టర్ భైరగోని భాను భీమ లక్ష్మణ్, వినయ్, శవాళ్ళ రాజయ్య ఆకుల ఎల్లయ్య, గజ్జి కనకయ్య ముస్తాల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు మంద రవీందర్ రెడ్డి చేనమల్ల బాబు, జాను,నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ గూడపు మహేష్ ఆ సన్నీ,మోహన్ రాకేష్,మహిళా కాంగ్రెస్ నాయకులు తొల్లా రాజేశ్వరి వంగ జయ రేకులపల్లి విజయలక్ష్మి జిల్లా నాయకులు మండల,గ్రామ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,పార్టీ అనుంబంధ నాయకులు,ప్రజలు ,కో ఆర్డినేటర్లు అందరూ పాల్గొన్నారు..




# జై బాపు! జై భీమ్! జై సంవిధాన్!

**సిద్దిపేట పవర్ కొమురవెల్లి 09 ఏప్రిల్** ఈ రోజు డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప రెడ్డి గారి ఆదేశాల మేరకు, మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో, కొమురవెల్లి మండలం రామ్ సాగర్ & కిష్టంపేట గ్రామ పాదయాత్రలో భాగంగా జరిగిన జై బాపు! జై భీమ్! జై సంవిధాన్! కార్యక్రమం. గ్రామంలో తొలుత అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అంబేద్కర్ ,మహాత్మా గాంధీ ల చిత్రపటాలను మరియు రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామాల్లో వాడవాడల పర్యటించారు. గ్రామ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి కొమురవెల్లి మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో అంబేద్కర్,మహాత్మా గాంధీ గారు చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను చాటి చెప్పేందుకు ప్రజలంతా రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో భాగస్వాములు కావాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు! జై భీమ్! జై సంవిధాన్! అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ గారి శాంతి సందేశం అంబేద్కర్ గారి సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని



విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు

జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు గ్రామస్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడం అలాగే రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా సమాయత్తం అయ్యేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బీజేపీ నీ నడిపిస్తున్న కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని యిలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలనీ జై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కొమురవెల్లి మండల ప్రజలకు పిలుపునిచ్చారు మన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని ఈ సందర్భంగా తెలియజేసి తదనంతరం రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరం కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు... ఈ కార్యక్రమలో CoOrdinator సుంకని శ్రీనివాస్ రెడ్డి సహ కోఆర్డినేటర్ బాలరాజు మండల కార్యవర్గ సభ్యులు నాయకులు మాజీ సర్పంచ్లు & ఎంపీటీసీలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళా నాయకులు, పార్టీ అనుబంధ అధ్యక్షులు, కో ఆర్డినేటర్లు, ప్రజలు & కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన...మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి...

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి** హవెలిఘనపూర్ మండలం తాజా మాజీ జడ్పిటిసి సిహెచ్. సుజాత శ్రీనివాస్ రెడ్డి కూతురు సాహితి రెడ్డి, అభినవ్ రెడ్డి ల నిశ్చితార్థం మెదక్ పట్టణంలోని మాయ గార్డెన్ లో జరిగింది, ఈ కార్యక్రమానికి బుధవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన జంటను ఆశీర్వదించారు. వీరి వెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు ఆర్కే. శ్రీనివాస్,జయరాజ్, ఆరెళ్ళ. గాయత్రి,మండల నాయకులు కిష్టయ్య, అంజ గౌడ్, కొంపల్లి సుభాష్ రెడ్డి,రామచంద్రారెడ్డి, మేకల సాయిలు, నరేందర్ రెడ్డి, సతీష్ రావు,సాప. సాయిలు, జుబేర్ అహ్మద్, యాదగిరి,తదితరులు ఉన్నారు...

## బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

- నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలి
- గురుకుల పాఠశాలలో త్వరలో మౌలిక వసతులు కల్పిస్తాం సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట పవర్ దుబ్బాక ఏప్రిల్ 9:**సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లోని అప్పిపూర్ గ్రామ పరిధిలో గల మహాత్మ జ్యోతి బా పులే తెలంగాణ బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు ఈ గురుకులంలో 391 మంది విద్యార్థులు ఉంటున్నారని డార్మెంటరీ గదులు మరుగుదొడ్లు రిపేర్లు తలుపులు కిటికీలు రిపేర్లు డైనింగ్ హాల్ కావాలని ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు పిల్లలకు వండిన వంటగదిలో భోజనాన్ని పరిశీలించి తాజా కూరగాయలు వాడాలని పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు పిల్లలకు డైట్ మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం అందించాలని సిబ్బందికి కోరారు నాణ్యత పరమైన వస్తువులను మాత్రమే వాడాలని కాలం చెల్లిన సరుకులు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పిల్లల తరగతి గదిలోకి వెళ్లి పిల్లలతో ఆప్యాయంగా పలకరించి అన్ని సదుపాయాలు బాగున్నాయా అని విద్యార్థులను భోజనం ఎలా ఉంది అంటూ ఆప్యాయంగా పిల్లలతో పలకరించారు స్టడీ అవర్స్ లో విద్యార్థులు గణిత సమస్యలను ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు ప్రస్తుతం కర్మటరి రెండు గదులు మరుగుదొడ్లు డోర్స్ తరగతి గదులకు కిటికీలు తలుపులు మైదానంలో కూర్చొని తినే విధంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు పనులు పూర్తి అయ్యాక మళ్ళీ పాఠశాలకు వస్తానని తెలిపారు పాఠశాల మంచి స్వేచ్ఛ వాతావరణం లో బాగుందని పట్టుదలతో చదివి జీవితం బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు కలెక్టర్ వెంట ఎంఈఓ ప్రభుదాస్ తాసిల్దార్ సంజీవ్ ఎంపీడీవో భాస్కర శర్మ గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు





## జ్యోతిబాపూలే స్ఫూర్తితో...హక్కుల సాధన కోసం బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలి

- బీసీల తెగింపు, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే ఎంత మాత్రం సహించేది లేదు
- అసెంబ్లీ ఆవరణలో జ్యోతి బాపూలే విగ్రహా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్
- బీసీల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న, పండగ సాయన్న, కొరవి కృష్ణస్వామిల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజవర్గ ప్రతినిధి ఏప్రిల్ :09** జ్యోతిబాపూలే స్ఫూర్తితో బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధమై హక్కులు సాధించుకుందామని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ లీగల్ సెల్ నేత కొట్టాల యాదగిరి ముదిరాజ్ తెలిపారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న, పండగ సాయన్న, కొరివి కృష్ణ స్వామిల స్ఫూర్తితో ఉద్యమించి కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ మేరకు పార్లమెంటులో 42 శాతం బిల్లు ఆమోదించే వరకు తెలంగాణ తెగింపును ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈనెల 11వ తేదీలోపు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో జ్యోతి బాపూలే విగ్రహా ప్రతిష్ట ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి అట్టడుగున నిలిచిన వెనుకబడిన వర్గాలు ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో ఉద్యమించి హక్కుల సాధనలో చారిత్రాత్మక నిర్ణయాలను సొంతం చేసుకుందామని చెప్పారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి అణగారిన, వెనుకబడిన వర్గాల కోసం కెసిఆర్ ఎన్నో కలలు కనగా, వాటిని నిజం చేసుకునే బాధ్యత మనపై ఉందని అన్నారు. 2017లో బీసీలకు 37 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసిన కెసిఆర్ చిత్తశుద్ధిని మర్చిపోవద్దని హితవు పలికారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన యువత కడుపులు ఎండి సమైక్యవాదుల కుట్రలకు మండి తెలంగాణ ఉద్యమాలకు ఊపిరి పోసినట్లు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్ని రకాల న్యాయం జరుగుతుందని భావించగా, మళ్లీ అన్యాయం, అణచివేత నిత్య కృత్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎంత మాత్రం సహించమని, పాలకులు బీసీలను మభ్యపెట్టడం కాకుండా ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, లేని పక్షంలో ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలోని ఉద్యమాలకు ఊపిరి పోసి హక్కులు సాధించుకుంటామని వివరిం



## పూరి గుడిసెకు కూడా చేరిన సన్నబియ్యం

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు
- కొమ్ము విజయకుమార్

**సిద్దిపేట పవర్ కొండపాక ఏప్రిల్ 9** పూరి గుడిసెలో జీవించే ప్రతి పేదవారికి కూడా సన్నబియ్యం చేరాయి అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ అన్నారు. కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో తలారి రాములు ఇంట్లో విజయ్ కుమార్ తో పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనీల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షలు ఏర్పుల మల్లేశం ,గ్రామ ఉపసర్పంచ్ నర్సింగారావులతో కలిసి సన్న బియ్యం తో వండిన భోజనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కడుపు నింపాలనే దృఢసంకల్పం తో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలందరికీ వరంలా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దండుగుల లక్ష్మణ్, చెంద్రం, లక్ష్మి,దండుగుల రాజు,నక్క రమేష్,నర్సింలు, మహిపాల్, తిమ్మారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బ్రహ్మం, సీనియర్ నాయకులు నాగరాజు, వార్డ్ మెంబర్ యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నంద కుమార్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను చందు, యువజన కాంగ్రెస్ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ప్రభు, సీనియర్ నాయకులు మహబూబ్, జప్తి నాచారం ఇందిరమ్మ కమిటీ మెంబర్ కిషన్ ,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ స్వామి గర్భగుడి ప్రధాన ద్వారము, గడప ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా గణేష్ కుటుంబ సభ్యులు


**సిద్దిపేట పవర్ కొండపాక ఏప్రిల్ 9** కొండపాక మండలం కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శివ భక్త మార్కండేయ స్వామి ఆలయం నిర్మాణం జరుగుతున్నది. అందులో భాగంగా బుధవారం శివ భక్త మార్కండేయ ఆలయ ప్రధానద్వార గడప నిర్మాణ పూజ కార్యక్రమం నిర్వహించగా పూజలో హైదరాబాద్ ఆల్విన్ కాలనీ చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ కుటుంబసభ్యులు , పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ శివ భక్తా మార్కండేయ స్వామి దేవాలయంలో మా నాన్న కీర్తిశేషులు జిల్లా సహదేవులు గారి జ్ఞాపకార్థం విరాళంగా ప్రధాన ద్వారము, గడపను ఇవ్వడం జరిగిందన్నారు. కుటుంబ సమేతంగా గర్భగుడిలో గడప ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో కొండపాక గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంతెన నాగరాజు, మామిడాల వెంకటేశం ,రవి, యాదగిరి , నవీన్, నాగరాజు, మరియు పద్మశాలి కుల బంధువులు అందరూ పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**సిద్దిపేట పవర్ సిద్దిపేట ఏప్రిల్ 09:**నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని బారాస కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన కోడెల ఐలవ్వ అనే మహిళకు 81,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ గ్రామ బారాస అధ్యక్షులు కోడెల మల్లేశం, మండల రైతు నాయకులు మంద ఐలయ్య తో కలిసి నూనె కుమార్ యాదవ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కోడెల ఐలవ్వ గతంలో అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోగా ఆర్థిక స్తోమత లేకపోవడంతో అప్పులు చేసి వైద్యం చేయించుకోవడం జరిగింది. ఈ విషయాన్ని కోడెల మల్లేశం బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ కి తెలియజేయగా వెంటనే మాజీ మంత్రివర్యులు హరీష్ రావు సూచనతో ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి తెలియజేసి సీఎంఆర్ఎఫ్ ద్వారా 81500 రూపాయల చెక్కును మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రాల నాగయ్య, కుసుంబ శేఖర్, మార్క బుచ్చయ్య, మూడోజు శుక్లాచారి, మూడోజు సాయి తేజ, చిన్నబోయిన శేఖర్, మూడోజు విద్యాసాగర్, ఆసర్ల కరుణాకర్, చిక్కుడు బాను, గాధగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సిందూజ, శ్రీకాంత్ దంపతులను ఆశీర్వదించిన...

ఎమ్మెల్యే రోహిత్ రావు...

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి** మెదక్ పట్టణంలో జిలేని గడ్డకు చెందిన గుండ్యాల జోగయ్య చిన్న కూతురు సింధుజ పెళ్లి మెదక్ పట్టణంలో సాయి బాలాజీ గార్డెన్ లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి డాక్టర్ రోహిత్ రావు సాయి బాలాజీ గార్డెన్ కు చేరుకొని వదు వరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఆడపిల్ల పెళ్లికి కళ్యాణ లక్ష్మి పథకం కింద ఒక లక్ష ఒక వంద పదహారు రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కల్యాణ లక్ష్మి పేదలకు వరంలాంటి దాని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దు

**నంగునూరు పిఎస్సిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్**



**సిద్దిపేట పవర్ నంగునూరు ఏప్రిల్ 9:** నంగునూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో చైర్మన్ కోల రమేష్ గౌడ్ నంగునూర్ మండల కేంద్రములో అలాగే వ్యవసాయ మార్కెట్ సిద్దన్నపేటలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ఆదేశానుసారం ఈరోజు నంగునూర్ సిద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ లో యాసంగి సీజన్ వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింద ని పి ఎస్ ఎస్ చైర్మన్ కోళ్ల రమేష్ గౌడ్ తెలిపారు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి దాన్యంను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధర 2320 2300 రూపాయలకు అమ్ముకొని రైతులు లాభ పడేలా ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ కావున ప్రతి రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపర్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నంగునూర్ మండల తహశీల్దార్ సరితా ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం ,ఏఈఓ సాయి వర్మ ,మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి , పిఏసిఎస్ డైరెక్టర్లు దేవులపల్లి బాలరాజు,లక్కపల్లి నర్సింలు గౌడ్,వంగర మల్ల రెడ్డి,రైతులు,నాయకులు, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రలను సద్వినియోగించుకోవాలి

**టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**



**సిద్దిపేట పవర్ నంగునూరుఏప్రిల్ 9:**వడ్ల కొనుగోలు కేంద్రలను రైతులు వినియోగించుకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి కోరారు. బుధవారం బద్దిపడగా గ్రామంలో పాలమాకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు విని యోగించుకోవాలని కోరారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని అన్నారు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. కార్యక్రమంలో ఏస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు బొమ్మల యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, ఆవుల నాగరాజు, రమేష్,చేర్యాల బాలయ్య, శేఖర్ రెడ్డి, పిల్లి నర్సింలు,చాంద్ పాషా,పంగ శేఖర్ రెడ్డి, మహేష్, లు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పాలమాకులపిఎసిఎస్సి చైర్మన్ మహిపాల్ రెడ్డి**



**సిద్దిపేట పవర్ నంగునూరు ఏప్రిల్ 9:**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జెపి తండా గ్రామంలో పాలమకుల పిఏసిఎస్సి ఆధ్వర్యంలో.. వడ్ల కొనుగోలు సెంటర్ ను ప్రారంభించడం జరిగింది చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సహకార సంఘం నిర్వహించిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకోవాలని దళారుల బారిన పడకుండదని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భూక్య బిక్షపతి నాయక్ సిఓ రాజేందర్ ఉప సర్పంచ్ ఆంజనేయులు మాజీ వార్డు మెంబర్లు భాస్కర్ హమాలి సంఘం అధ్యక్షుడు యాదగిరి బాలయ్య నర్సింలు యాదగిరి రాజు నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా రాములోరి రథోత్సవం

**సిద్దిపేట పవర్ కొండపాక ఏప్రిల్ 09:** సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో శ్రీ సీతాస మేత శ్రీరామచంద్రమూర్తి గరుడా సేవా రథోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి స్వామివారి గరుడ సేవ రథోత్సవాన్ని ప్రారంభించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. స్వామివారిని రతం పై ప్రతిష్టించి భక్తులు భజనలు, సంకీర్తనలు చేస్తూ గ్రామంలో స్వామివారిని పురవీధుల గుండా ఊరేగించారు. ఇస్కాన్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం, మహిళాలు కొలాటం ఆడుతూ నృత్యాలు చేశారు. భక్తులు రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ రథోత్సవంలో మాజీ సర్పంచ్ కాసం నవీన్ , పోల్కంపల్లి జయంతి , పిఆన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరెందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరెందర్ , మాజీ ఎంపిటిసి ఇండ్ల కనకయ్య , వివిధ పార్టీ ల నాయకులు మల్లం అయిలయ్య , కొంతం కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు



# జై భీమ్ జై బాపు జై సంవిధాన్

**సిద్దిపేట పవర్ మద్దూరు 09 ఏప్రిల్** అనే నినాదంతో ఏఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర పిసిసి మరియు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి సూచన మేరకు ఈరోజు ధర్మారం గ్రామంలో మద్దూర్ మండల అధ్యక్షులు మేక మల్లేశం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మద్దూరు మండల్ కోఆర్డినేటర్ ఆలేటి సిద్దిరాములు ముఖ్యఅతిథిగా మరియు మార్కెట్ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి మండల వైస్ ప్రెసిడెంట్ ముస్తాల మనోహర్ జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొంగరం శేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ యాకూబ్ కృష్ణారెడ్డి మండల్ నాయకులు ఎండి చౌకత్ గణేష్ ఇట్టబోయిన కనుక చంద్రం శ్రీశైలం కనకయ్య కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు





# జవాబు పత్రాలను సరిగా మూల్యాంకనం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట ఏప్రిల్ 9** సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ను జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా జవాబు పత్రాలను సరిగా మూల్యాంకనం చేయాలని సూచించారు. అలాగే మూల్యాంకన కేంద్రం వద్ద త్రాగునీరు ఇతర అన్ని సౌకర్యాలను సమకూర్చాలని డీఈఓ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

**సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య**

**అంబేద్కర్ చౌరస్తాలో సిలిండర్ తో నిరసన**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజవర్గ ప్రతినిధి ఏప్రిల్ :09** పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ తగ్గించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్, ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై 50 పెట్రోల్ డీజిల్ పై రెండు రూపాయలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై భారం వేయడం దారుణమని విమర్శించారు. గ్యాస్ ధరల పెంపు వల్ల దేశవ్యాప్తంగా 7000 కోట్ల రూపాయల భారం, పెట్రోల్ డీజిల్ ధరల పెంపు వల్ల 35 వేల కోట్ల రూపాయల భారం పడుతుందని అన్నారు. ఉజ్వల గ్యాస్ పథకం లబ్ధిదారులకు సాధారణ వినియోగదారులతో పాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పై పెద్ద భారం పడుతుందని అన్నారు. అంతర్జాతీయంగా మార్కెట్ క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించి ఆ ఫలితాలను అందించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని దీని కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరల పై నియంత్రణ తెస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అన్ని రకాల సరుకుల ధరలను వస్తువుల ధరలను విపరితంగా పెంచిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్యాస్ ధరలను 130.57 శాతం పెంచడంతో పాటు సబ్సిడీ కూడా తగ్గించుకుంటు వచ్చిందని తెలిపారు. కార్పొరేట్ల కంపెనీలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ వినియోగదారులపై కోట్ల రూపాయల భారం వేస్తుందని విమర్శించారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసహరించుకోవాలన్ని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గజ్వేల్ మండల కార్యదర్శి సందీటి రంగారెడ్డి, సిపిఎం నాయకులు బండ్ల స్వామి, మొగోల్ల రాజు, భాషయ్య, మరాఠీ ఐలయ్య, రాజులు, నర్సింలు, రమేష్, బిక్షపతి,మ



# బసవేశ్వర స్వామి జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**వీర శైవ సమాజం నేత శివప్ప**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట ఏప్రిల్ 9:** వీర శైవ సమాజం ఆరాధ్య దైవం మైన బసవేశ్వర స్వామి జయంతిని ఈ నెల 30 న నిర్వహిస్తున్నట్లు నిర్వహుకులు శివప్ప తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వీరశైవ సమాజం నాయకులు మాట్లాడారు. బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి జయంతి నీ అధికారికంగా జరపాలని కోరారు. బసవేశ్వర స్వామి జయంతి నీ కుల మత సంబంధం లేకుండా అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. గత ప్రభుత్వంలో ఆయన జయంతి నీ గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల బద్రప్ప, ప్రశాంత్, కర్నె నాగరాజు, బావుపల్లి యాదగిరి, గందే శివకుమార్, బావుపల్లి వీరేశం, గరుగుపల్లి పల్లి రాజమౌళి, శంకరశెట్టి శివలింగం, బద్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# సన్న బియ్యాన్ని పంపిణీ చేసి అక్కడే భోజనం చేసిన మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి

**సిద్దిపేట పవర్ చేర్యాల 09 ఏప్రిల్** చేర్యాల మండలం నాగపురి, ( దూదేకుల పల్లి ) గ్రామంలో మంజ నర్సవ్వ గారి ఇంట్లో రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన సన్న బియ్యం నరసమ్మ గారి ఇంట్లో భోజనం చేసిన చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అందె నాని బ్లాక్ కాంగ్రెస్ మంజ మల్లేశం మహిళా కాంగ్రెస్ pacs చైర్మన్ మెరుగు కృష్ణ మేడ శీను చనమల్ల బాబు,చిరుమల్ల నరసింహులు భైరగోని భాను, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ గూడెపు మహేష్ వినయ్,శవల్ల రాజయ్య,గూడెపు మహేష్, బుమని బాలరాజు, జింకలా మోహన్, సన్నీ, రాకేష్,తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సిద్దిపేట పవర్ చేర్యాల 09 ఏప్రిల్** చేర్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర BC సంక్షేమ శాఖ మరియు రోడ్డురవాణా శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు సహకారంతో చేర్యాల మాజీ ZPTC కొమ్ము నర్సింగరావు గారి చేతులమీదుగా చేర్యాల పట్టణంలోని గుడాల లింగయ్య గౌడ్ కు.29.000.ఇంద్ర చంద్రశేఖర్ (గౌరాయపల్లి) 45.000.బొచ్చు కల్పన (గౌరాయపల్లి) 34.000. నూనే బుచ్చమ్మ (ఎల్లదాస్ నగర్)వెచరేణి.30.000.మోత్తం 1.38000.00. రూపాయల చెక్కులను అందజేశారు ఈకార్యక్రమంలో MD.ఖాజా.ఒగ్గు మల్లెశం.చెవిటి లింగం(మాజీ కౌన్సిలర్).వెలగల దుర్గయ్య.కాటం మల్లెశం.పర్షరాములు గౌడ్.శ్రీశైలం.తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి చేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్

**సిద్దిపేట పవర్ చిన్నకోడూరు ఏప్రిల్ 9**నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. నారాయణరావు పేట మండలం గోపులపూర్ గ్రామానికి చెందిన భుస్సవేనీ మౌనిక అనారోగ్యం బాగాలేక ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కును ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు , కౌన్సిలర్ రియాజ్ కలిసి చెక్కును మౌనిక కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.పేదల ఆరోగ్యం విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులూ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురటి రాజయ్య , నాయకులు చేల్లోజు కనకచారి పాల్గొన్నారు.



# రేబర్తి ప్రభుత్వ పాఠశాల Annual Day వేడుకలలో పాల్గొన్న ఉమ్మడి మద్దూరు మండల మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి

**సిద్దిపేట పవర్ మద్దూరు 09 ఏప్రిల్**

సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి ప్రభుత్వ పాఠశాలలో నిన్నటి రోజున జరిగిన Annual Day వేడుకలలో ఉమ్మడి మద్దూరు మండల మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని, సెల్ఫోన్ మరియు సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు అందుకొని తమ తల్లిదండ్రులకు, తమ గురువులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని దిశా నిర్దేశం చేశారు. నూతనంగా నియామకం పొందిన ఉపాధ్యాయులను మరియు ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బాకీ చంద్రబాను కలిసి శాలువాతో సత్కరించారు. పాఠశాలకు ఏదైనా అవసరం ఉంటే ఎల్లవేళలా సహకరిస్తానని చెప్పారు.



# ఆన్లైన్, ఆఫ్లైన్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**



**సిద్దిపేట పవర్ సిద్దిపేట ఏప్రిల్ 09:**ఆన్లైన్ ఆఫ్లైన్ బెట్టింగు లకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవు అని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. బుధవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వారు మాట్లాడారు.జిల్లాలో ఎవరైన క్రికెట్, మరే ఇతర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్‌నెట్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితులై సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తిగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపిల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు సూచించారు.పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని తెలిపారు. ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సిద్ధిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.